రక్తదాన శిబిరం సక్సెస్

జడ్చర్ల, ఫిబ్రవరి 3 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్లలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 1,071యూనిట్ల రక్తదానం చేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మెగా రక్తదానం శిబిరం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల, మిడ్జిల్, నవాబ్‌పేట, బాలానగర్, రాజాపూల్, ఊర్కొండ మండలాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి రక్తదానం శిబిరాన్ని విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుష్పలత, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మురళి, నాయకులు యాదయ్య, ఇంతియా జహూన్, శంకర్‌నాయక్, గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

60మందికి కంటి పరీక్షలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

మక్తల్, ఫిబ్రవరి 3 : లైన్స్‌క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని క్లబ్ మక్తల్ అధ్యక్షుడు డీవీ చారి అన్నారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ లైయన్స్‌క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా డివిజన్ డిస్టిక్ చైర్‌మాన్ కడుమూరి శ్రీనివాస్ సహకారంతో పాలమూరు రాంరెడ్డి కంటి దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన కంటి వైద్య శిబిరంలో 60మందికి కంటి పరీక్షలు చేయగా, 30మందికి కంటిలో పలు సమస్యలు ఉండడంతో కంటి శస్త్ర చికిత్స నిమిత్తం పాల మూరు రాంరెడ్డి కంటి దవాఖానకు తరలించామన్నారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి అంజన్‌కుమార్, రమేశ్‌రావు, అంబదాస్, లయన్ సభ్యులు ఉన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తదానం చేసిన 1,071మంది నాయకులు
- ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

జడ్చర్ల, ఫిబ్రవరి 3 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని జడ్చర్లలో సోమవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతమైంది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ్చర్లలోని ప్రేమ్‌రంగా గార్డెన్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని స్వరణ్‌రెడ్డి ప్రారంభించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో దాదాపు 1,071మంది రక్తదానం చేశారు. లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దత్తున తరలివచ్చారు. ముందుగా వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో కావేరమ్మపేట వద్ద గల ఎంబీమెడికల్ నుంచి ఫ్లైఓవర్ మీదుగా ప్రేమ్‌రంగా గార్డెన్ వరకు మోటార్ సైకిల్, కారు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, కౌన్సిలర్లు ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్ గౌడ్ లత, చైతన్య, నవనీత కొరిడల్, జ్యోతికృష్ణా రెడ్డి, మహేశ్, శశికిరణ్, సతీశ్, శ్రీశైలమ్మ, మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, యాదయ్య, ఇమ్మ్యూ, ప్రణిల్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీశైలం యాదవ్, నర్సింహులు, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

జడ్చర్ల : రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుమారుడు స్వరణ్‌రెడ్డి

జడ్చర్ల : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బాలానగర్‌లో..

బాలానగర్, ఫిబ్రవరి 3 : మాజీ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బాలానగర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. పెద్దాయపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో బీఆర్ఎస్ శ్రేణులు అత్యధికంగా పాల్గొని లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వాల్యానాయక్, వెంకటాచారి, లక్ష్మణ్‌నాయక్, గోపాల్‌రెడ్డి, లింగూనాయక్, జగన్‌నాయక్, చెన్నారెడ్డి, ప్రకాశ్, రాములునాయక్ పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో సోమవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తల మధ్య భారీ కేక్‌కట్ చేసి రోగులకు స్వీట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్చర్లకు తరలివెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని నవాబ్‌పేట మండలం నుంచి దాదాపు 180 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు శీనయ్య, అనంతయ్య, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్, చెన్నయ్య, పురుషోత్తం, రాంప్రసాద్ సంతోష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చందర్‌నాయక్, అబ్దుల్లా, సత్యం, తాహెర్, యాదయ్య యాదవ్, గోపాల్, కృష్ణగౌడ్, శ్రీను, యాదయ్య, నర్సింహనాయక్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భోజయ్యచారి పాల్గొన్నారు.

బాలానగర్‌లో లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవాబ్‌పేటలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

ఫిర్యాదును పరిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 3 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఐదు ఫిర్యాదులు వచ్చాయి. అందులో రెండు ఫిర్యాదులు కుటుంబ కలహాలకు సంబంధించినవి కాగా, మూడు ఫిర్యాదులు భూ తగాదాలకు సంబంధించి ఎస్పీ బాధితులతో నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్య అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను పరిశీలించి చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత సీఐ, ఎస్సైలకు ఫోన్‌లో ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

గురుకుల పాఠశాలలో తాసీల్దార్ తనిఖీ

మరికల్, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సోమవారం తాసీల్దార్ అనిత్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులు, వంట గదిని పరిశీలించారు. మెనూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, గిర్ధవరి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం

సదస్సులో మాట్లాడుతున్న మహ్మద్ ఉమర్

నారాయణపేట, ఫిబ్రవరి 3 : దేశంలో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య పెరగుతుందని, క్యాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. ఫిబ్రవరి 4వ తేదీన జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్, దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ ఆదిత్య, డాక్టర్ మోహన్ పాల్గొన్నారు.

పూసల్‌పాడ్‌లో చిరుత దాడిలో ఆవు మృతి

మరికల్, ఫిబ్రవరి 3 : చిరుత దాడిలో ఆవు మృతి చెందిన ఘటన పూసల్‌పాడ్‌లో సోమవారం చోటు చేసుకున్నది. మండలంలోని పూసల్‌పాడ్ గ్రామంలోని సంజీవ కొండ వద్ద సోమవారం తెల్లవారుజామున గొల్ల నర్సింహులకు చెందిన ఆవుపై చిరుత దాడి చేసి చంపింది. ఈ విషయమై రైతు అటవీశాఖ బీట్ అధికారి మల్లేశ్‌కు సమాచారం ఇవ్వగా ఆయన ఘటన స్థలాన్ని పరిశీలించి చిరుత తిరుగుతున్నట్లు నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుత సంచారంతో పూసల్‌పాడ్, సంజీవ కొండ ప్రాంతాల్లో ప్రజలు భయం భయం గడుపుతున్నారు.

చలో హైదరాబాద్ కరపత్రాల విడుదల

ధన్వాడ, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే 'లక్షప్పులు– వెయ్యి గొంతులు' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పునకు లోబడి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, నర్సింహులు, శంకర్, తిమ్మయ్య, బసంత్, తిరుమలేశ్, భరత్, రుమ్మయ్య, నాగరాజు, కాశయ్య ఉన్నారు.

కారుకొండలో పూర్వ విద్యార్థుల ఉదారత

సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3: మండలంలోని కారుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1989–90 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో రూ.2లక్షలు వెచ్చించి సరస్వతీ దేవి ఆలయాన్ని నిర్మింపజేసి, అందులో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థులను పలువురు గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం దశరథ్‌నాయక్, పూర్వ విద్యార్థులు కృష్ణయ్య, శ్రీనివాస్, వెంకటేశ్, శేఖర్, లింగం, గోపాల్, హర్షవర్ధన్, సత్యనారాయణ, ఊషన్న పాల్గొన్నారు.

కొత్త గ్రామ పంచాయతీగా ఏపీఆర్ తండా

భూత్పూర్, ఫిబ్రవరి 3: మండలంలో కొత్తగా గ్రామ పంచాయతీగా ఏపీఆర్ తండా ఏర్పడినట్లు ఎంపీడీవో ప్రభాకరాచారి తెలిపారు. సోమవారం ఆయన ఏపీఆర్‌తండాలో ఓటర్ జాబితా ప్రకటించారు. 315మంది ఓటర్లు ఉన్నట్లు జాబితాలో ప్రకటించారు. ఇంతకు ముందు మండలంలో 18గ్రామ పంచాయతీలు ఉండగా, కొత్తగా 6వార్డులతో మరొకటి చేరడంతో సంఖ్య 19కి చేరిందని ఎంపీడీవో తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఈ తండాకు ప్రత్యేకంగా ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడడంతో తండావాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రజిత, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు మార్కెట్‌కి భారీగా వేరుశనగ

పాల మూరు, ఫిబ్రవరి 3 : మహబూబ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో భారీగా వేరు శనగ వస్తుంది. ఈసారి పల్లి రైతన్నలకు నిరాశే మిగిలింది. ఒక్కరోజే మార్కెట్ యార్డుకు 6,397క్వింటాళ్ల పల్లి వచ్చినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి బాలమణి తెలిపారు. క్వింటాకు గరిష్ఠంగా రూ.6,169, కనిష్ఠంగా రూ.4,005 పలికిట్లు తెలిపారు. అదేవి ధగా రాగులు గరిష్ఠంగా రూ.4,331 లు కాగా, కనిష్ఠంగా రూ.3,729 పలికిట్లు ఆమె తెలిపారు. మార్కెట్ యార్డులో కొను గోలుదారులు సరైన సమయంలో టెండర్లు వేస్తున్నట్లు తెలిపారు.

గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలి

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

పసుపు బండారు చల్లి దీవెనలు ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, ఫిబ్రవరి 3 : గొల్ల కురుమల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీరలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన బండారు వేడుకల్లో పాల్గొని దంపతులపై పసుపు చల్లి దీవించారు. గొల్ల కురుమలకు సబ్సిడీపై గొర్రెలను అందించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని ఆర్థికంగా బలోపేతం చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మాదాసి కురువ కుల సంఘం నాయకులు గొంగడితో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, నర్సింహాగౌడ్, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గోవిందప్ప, ఆశప్ప, పాలప్ప, మల్లప్ప, లింగప్ప పాల్గొన్నారు.

రేపటిలోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్

ఎంఈవో కార్యాలయంలో డీఈవో ప్రవీణ్‌కుమార్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 3 : విద్యార్థుల సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో ఈనెల 4వ తేదీలోగా అప్‌లోడ్ చేయాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ అర్బన్ మండల వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ సెంట్రల్ ఆపార్ విద్యార్థుల భవిష్యత్తుకు ఆధారంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్ఎంలు, కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్‌తో మాట్లాడి ఎంఈవోలు, సీఆర్‌పీలు వారి పరిధిలో ఉన్న విద్యార్థుల వివరాలు ఆపార్‌కార్డు జారీకి అవసరమైన దస్తాలతో నవీకరించేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ అర్బన్ ఎంఈవో లక్ష్మణ్‌సింగ్, సీఆర్పీలు శ్రీనివాసులు, గీతారాణి, వరలక్ష్మి, మొగులయ్య, క్లస్టర్ రిసోర్స్ పర్సన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ హరిత పాల్గొన్నారు.

విరాళం అందజేత

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3 : మండల కేంద్రం సమీపంలోని నల్లరాళ్లగుట్ట వద్ద తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గానూ జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సోమవారం రూ.25వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 3 : ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో నులిపురుగుల నివారణ దినోత్సవ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1–19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వాలన్నారు. పిల్లల్లో నులిపురుగు సమస్య లేకుండా ఇవి చిన్నారులను కాపాడుతాయన్నారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని, వారి ఎదుగుదల అభివృద్ధిలో తోడ్పడుతాయని పేర్కొన్నారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం పాఠశాలలు, అంగన్‌వాడీలు, పీహెచ్‌సీల్లో అల్బెండజోల్ మాత్రలు వేయించాలని గ్రామాల్లో టాంటాం వేయించాలని డీపీవో, మహిళా సంఘాల ద్వారా అవగాహన కల్పించాలని డీఆర్‌డీవోను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణ, డీఈవో ప్రవీణ్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ జరీనాబేగం, డీపీవో పార్థసారథి, డీఆర్‌డీవో నర్సింహులు, వైద్యారోగ్యశాఖ మాస్ మీడియా అధికారిని మంజుల పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 3 : నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 1 నుంచి 19 ఏళ్లలోపు ఉన్న వారందరికీ అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ మొత్తం 1,57,650 మంది పిల్లలకు మాత్రలు వేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. సమావేశంలో డీడబ్ల్యూవో జయ, వైద్యులు శైలజ, జయచంద్రమోహన్, రాఘవేందర్, మల్లికార్జున్ ఉన్నారు.

ఆర్జీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రజావాణిలో ప్రజలు అందించే ఆర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 18 ఫిర్యాదులు వచ్చాయి. ఆర్జీలను నేరుగా స్వీకరించిన కలెక్టర్ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలం, ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై నివేదిక ఇవ్వాలి..

జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ కళాశాల హాస్టల్ భవనం, ఫర్నీచర్ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఉల్లిగుండం రోడ్డుకు బీటీ వేయాలి

దామరగిద్ద, ఫిబ్రవరి 3 : మండలంలోని ఉల్లిగుండం గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని మాజీ ఎంపీటీసీ కిషన్‌రావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో వేసిన రోడ్డుకు గుంతలు పడి వాహనాల రాకపోకలకు, రైతులు తమ పంట ధాన్యాలను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చాలా ఇబ్బందులు కలుగుతున్నందున కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించామని కిషన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి ఉన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బాలానగర్ ఎస్సైగా లెనిన్

బాలానగర్, ఫిబ్రవరి 3 : బాలానగర్ ఎస్సైగా లెనిన్ సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు బాలానగర్ ఎస్సైగా విధులు నిర్వహించిన తిరుపాజీని ఉన్న తాధికారులు మహబూబ్‌నగర్ వీఆర్‌కు బదిలీ చేయగా, నాగర్‌కర్నూల్ జిల్లాలో వీఆర్‌లో ఉన్న లెనిన్‌ను బాలానగర్ ఎస్సైగా బదిలీ చేశారు. లెనిన్ గతంలో బాలానగర్ ఎస్సైగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసుశాఖకు సహకరించాలని ఎస్సై లెనిన్ కోరారు.

అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టిజన్లకు రెగ్యులర్ చేయాల్సిందే

మాట్లాడుతున్న టీవీఏసీ–జేఏసీ చైర్మన్ ఈశ్వర్‌రావు

- చర్చలకు పిలువకపోతే 20న చలో విద్యుత్ సౌధ
- లక్ష మందితో హైదరాబాద్ వచ్చి ఎన్టీఆర్ స్టేడియంలో బైఠాయిస్తాం
- టీవీఏసీ జేఏసీ చైర్మన్ ఈశ్వర్‌రావు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 3: 'మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కచ్చితంగా మీ సమస్య పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఆర్టిజన్ల సమస్యను పరిష్కరించాలని అడుగుతున్నాం.!' అని టీవీఏసీ–జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఆర్టిజన్లకు కన్వర్షన్ చేయాల్సిందేనని ఉద్ఘాటించారు. ఆర్టిజన్ల న్యాయ సమ్మత డిమాండ్ల సాధనలో భాగంగా రాష్ట్రవ్యాప్త కన్వర్షన్ యాత్రను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ నుంచి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలన్నారు. రాష్ట్రవ్యాప్త కన్వర్షన్ యాత్ర ఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి ప్రారంభమైందని నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకుంటుందన్నారు. ఈ యాత్ర పూర్తయ్యేలోగా ప్రభుత్వం ఆర్టిజన్ల సమస్యల పరిష్కారంపై చర్చలు జరిపి మా డిమాండ్లు వినాలన్నారు. ఈనెల 12, 13 తేదీల తర్వాత జేఏసీతో చర్చలకు రాకపోతే రాబోయే రోజుల్లో మరో పోరాటమేనని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారని ఒక్కో కార్మికుడి కుటుంబంలో ఐదుగురు సభ్యులు లెక్కేసుకుంటే లక్ష మందిమి అవుతామన్నారు. ఆర్టిజన్లు భార్యాబిడ్డలు, తల్లిదండ్రులతో కలిసి హైదరాబాద్‌లో వచ్చి ఎన్టీఆర్ స్టేడియంలో బైఠాయిస్తామని, ఆ స్థాయి వరకు రానీయొద్దని కోరుకుంటున్నామన్నారు. తాము న్యాయ సమ్మత డిమాండ్ల సాధనలో భాగంగానే ముందుకు సాగుతున్నామనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులు గుర్తించినా ప్రభుత్వ నిర్ణయం మేరకు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఆర్టిజన్లు అందరినీ కన్వర్షన్ చేయడంతో పాటు రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దీని వల్ల ప్రభుత్వంపై వందలు, వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం ఏ మాత్రం పడదని కేవలం 5, 6 కోట్లు మాత్రమే అదనపు భారమవుతుందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయడం వల్ల ఉద్యోగ భద్రతతో పాటు ప్రభుత్వానికి, ప్రజలు మరింత మెరుగైన సేవలు అందించగలుగుతామన్నారు. బడ్జెట్ సమావేశాల్లో విద్యుత్ శాఖ బడ్జెట్‌ను కేటాయించడంతో పాటు ఆర్టిజన్ల సమస్యల పరిష్కారానికి వెంటనే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఎంతమంది అడ్డుపడినా.. తాము కన్వర్షన్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ భవన్ ఎదుట నిరసన ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో టీవీఏసీ–జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వజీర్, మహబూబ్‌నగర్ జిల్లా జేఏసీ కన్వీనర్ చంద్రారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజిం